పండిజ్ఞమ్మ శతకము

13112

పందిళ్లమ్మ శతకము.

“ వాఙ్మయకారహర్యక్షు ”

విరచితము

మొదటికూర్పు 500 ప్రతులు

చీరాల, శ్రీ లక్ష్మీ ముద్రాక్షరశాలయందు
ముద్రితము.

1938

రిజిస్టరుబడ్డ కాపీరైటు.] [వెల రు 0—2—0.

పందిళ్లమ్మశతకము.

"వాగ్గేయకారహార్యక్ష" కట్టా అచ్చయ్యకవి

విరచితము

మొదటికూర్పు 500 ప్రతులు.

చీరాల, శ్రీ లక్ష్మీ ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1938

రిజిస్టర్డు కాపీరైట్.] [వెల రు 0—2—0.

ఆశీస్సు

కం॥ శ్రీమద్దేవీభక్త శి
ఖామణి యొకఁడు ప్రదానకలితమనస్కుం
డీముద్రణాభృతి యిడె శేత
కామృతపాత్రమును చేతికందిచ్చినటుల్॥

కం॥ సుకవీశ్వరుండు కృతిక
న్యకఁ గాంచినయంతనె ఘనమా? యద్దానిన్
బ్రకటించు దాత, చేకొని
సుకించు నేత దొరకినన సుకృతమనదగున్॥

కం॥ ఆయుత్తమభక్తునిఁ గా
త్యాయని విద్యాచిరాయురారోగ్యయశ
శ్శ్రీయుతుఁ జేయుంగాత! కృ
పాయత్తస్వాంతయగుచు నని దీవింతున్॥

గ్రంథకర్త.

పందిళ్లమ్మ శతకము

కం॥ శ్రీమచ్ఛక్తి వనంగా
భూమిని పందిళ్లపల్లిపురవరమునయం
దామోదంబున వెలసిన
భామాజనకల్పకమ్మ ! పందిళ్లమ్మా॥ 1

కం॥ కాళీ ! వృజినసమీరణ
వ్యాళీ ! సంవ్రాజితామరాళీ ! గుణరిం
ఛోళీ ! శ్రుతిహిత మృదువాక్
పాళీ ! కాపాడుమమ్మ ! పందిళ్లమ్మా॥ 2

కం॥ దుర్గా ! పాలితకవిబుధ
వర్గా ! నిలయీకృతాప వర్గా ! నిలస
న్మార్గ ! జయనిసర్గ! ముదిత
భర్గా ! నను బ్రోవుమమ్మ ! పందిళ్లమ్మా॥ 3

కం॥ గౌరీ ! వేదారణ్యమ
యూరీ ! వాగ్విజితకీరి ! యుగ్రప్రియ ! కౌ
మారీ ! నుతజంభారీ !
వారింపగదమ్మ ! భవము పందిళ్లమ్మా॥ 4

కం॥ అంబా ! నవరత్నప్రా
లంబా ! నిరుపమకృపావలంబా ! సుజ్ఞా
నాంబా ! మోక్షద భవతా
పం బాపంబూడుమమ్మ ! పందిళ్లమ్మా॥ 5

క॥ దేవీ ! శ్రీకైవల్యపు
దీవీ ! యరిగూల్చుక్రోవి తెలివియలరుచె
త్రావీ ! నుడితేనియ నడ
బావీ ! నీకేవి సామ్య ? పందిళ్లమ్మా॥ 6

క॥ కొందఱు గొంతెయుపాట్లన్
గొందఱు టెంకాయలిచ్చి కొల్తురు నే నీ
కుం దనివిగ గంధము లొక
వంద సమర్పింతునమ్మ ! పందిళ్లమ్మా॥ 7

క॥ నిక్కపు భక్తుండనం గని
యొక్కఁడె కొల్చి కొలిపించు నోరుచే ధనికుల్
దక్కరులని తెలిసి మధుర
వాక్కులు నాకీయుమమ్మ ! పందిళ్లమ్మా॥ 8

క॥ ఆకాళిదాసు మును ని
న్నే కరణిం గొల్చి వాగమృతధారాను
శ్రీకలితకావ్యఘటనా
పాకము గడియించెనమ్మ ! పందిళ్లమ్మా॥ 9

క॥ విద్యాగంధమె నీస్మర
ణోద్యోగమునకు ఫలమనియును బూజింతున్
బాద్యాదికముల భక్తిన్
బ్రోద్యదిత కరుణగొమ్మ ! పందిళ్లమ్మా॥ 10

కం॥ పలుమాఱుల్ నీపూజకు
వలనొప్పఁ బత్రి పుష్ప ఫల తోయములన్
నలువుగ గొని మత్కవితో
త్పలగంధియె తెచ్చునమ్మ ! వందిళ్ళమ్మా॥ 11

కం॥ నీకిదె గ్రంధము పత్రము
శ్లోకము పుష్పంబు భక్తి సురుచిరఫల మ
స్తోకరసము తోయమ్మని
ప్రాకటముగ నెంచవమ్మ ! వందిళ్ళమ్మా॥ 12

కం॥ పత్రమ్మా శత్రున కసి
పత్రమ్మయాణపాత పత్రిమ్మా స
త్పాత్రమ్మా నుతికిని శత
పత్రాయతనేత్రవమ్మ ! వందిళ్ళమ్మా॥ 13

కం॥ పుష్పము భక్తునిగాచున్
దుష్పరిణతి నాపిచేయు త్రుటికాలమునన్
గీష్పతి నానందమహా
బాష్పము లురలించునమ్మ ! వందిళ్లమ్మా॥ 14

కం॥ ఫలము బహుళతీర్థాటన
ఫలము నొడంగూర్చు వేదపారాయణసత్
ఫలమును జేర్చు ఘనతపః
ఫలమును సమకూర్చునమ్మ ! వందిళ్లమ్మా॥ 15

కం॥ తోయం బఘపుంజము గడ
దోయందోడగగ సతంబరులపై గతిగా
దూయుంగడగగ వివిధో
పాయంబుల్ సూపునమ్మ వందిళ్ళమ్మా॥ 16

కం॥ నవరసయు క్తంబగు మ
త్కవితాన్నై వేద్య మర్పితంబుగ జేతుగా
శివురాణీ! నాకుంగల
భవభయముం బాపుమమ్మ ! వందిళ్లమ్మా॥ 17

కం॥ మత్కవితా సాగరమున
సత్కావ్యమ్ములను మణులెసగె నీదయచే
పత్కరములగుచు నవి యా
పత్కాలము గడపునమ్మ ! వందిళ్లమ్మా॥ 18

కం॥ ఎన్నియలంకారము లవి
యున్నిగచింతుగా భవన్మహాత్మ్యగుణ గణా
భ్యున్నతిం గాంచనమణి సం
పన్నము సమకూడనిమ్మ! వందిళ్లమ్మా॥ 19

కం॥ సంగత మడంగ కేళీ
శృంగారమతాళివి సరసిమొ కృతి భావో
త్తుంగ తరంగ వీచింఖా
భంగగతుల నూగుమమ్మ! వందిళ్లమ్మా॥ 20

కం॥ భువి పరిమళింప, వ్యోమము
రవళింపగ, వాయువు విసర, ననల వరుణుల్
దివిఁ గొనఁ గలావిఁ జల్లగ
భవదుత్సవ మొప్పునమ్మ ! చందిళ్ళమ్మా॥ 21

కం॥ భూరుహవితానముల చతు
ర్వేదామలతంతులిల తనివిఁ మహానటనా
ట్యాదృతి మారుతవీణా
వాదన మొనరింతువమ్మ ! చందిళ్ళమ్మా॥ 22

కం॥ పార్వతి ! ప్రకృతిరమామణి
సర్వతరులతాలతాంత సహితాంజలి శా
ఖోర్వరపుఁ గలిమి లోచన
పర్వంబుగ బట్టునమ్మ ! చందిళ్ళమ్మా॥ 23

కం॥ మాయూరనటి; మృదంగం
బా! యన ఘనములుఱుము, గాలి బయకాఱై తి
ష్ఠాయిల నందుచు బాడగ
గాయకఁ దమినాడునమ్మ ! చందిళ్ళమ్మా॥ 24

కం॥ తెర యింద్రధను స్సభ్యం
తరనాటకశాల పాత్రధరచాతకముల్
మెఱుపుల్ దివ్వెలు పరత
త్త్వ రసమ్మ ? ప్రదర్శనమ్ము ! చందిళ్ళమ్మా॥ 25

కం॥ శాంకరి! గీర్వాణులు ని
కింకర కింకరులు పాడి గేయంబుల ని
శ్శంకగ గాహళ భేరీ
భాంకృతు లొనరింతురమ్మ! పంగిడ్లమ్మా॥ 26

కం॥ నిను గొలువ శంఖ భేరీ
పణవ పటహ కాహళముఖ వాద్యధ్వనిక
న్నను బద్ధగద్గదావ్వా
ధ్వని హృద్యంబా గదమ్మ! పంగిడ్లమ్మా॥ 27

కం॥ ఒక్కడె తనయుడు జ్వరమున
బొక్కుచు నున్నాడని భయమున మ్రొక్కిన యా
మ్రొక్కుం జెల్లించెద నీ
ఫక్కిగ గృతినందికొమ్మ! పంగిడ్లమ్మా॥ 28

కం॥ నీపాదాబ్జమరందము
నా పుత్రుడు గ్రోలినకతనగదా! సంజ
వీపానంబును గొన్నటు
బాపుకొనెగ రుజ నిజమ్ము పంగిడ్లమ్మా॥ 29

కం॥ నీ నామస్మరణంబౌ
నానావిధరోగవారణనివారణ పం
చానన మదిలేక యమృత
పానంబుగ వృథగదమ్మ! పంగిడ్లమ్మా॥ 30

కం॥ నాపట్టియన నిజంబుగ
నీపెట్టిన భిక్షమని గణించి యతని నే
జూపెట్టితి నిక దాసుని
బ్రాపై రక్షింపుమమ్మ! పందిళ్ళమ్మా॥ 31

కం॥ పసివాడు శాస్త్రగంగా
రసమజ్జన మాచరింపరా! యనుచు దయా
రసభోజనమిడి సుయశో
వసనంబుల గట్టనిమ్మ! పందిళ్లమ్మా॥ 32

కం॥ ఒకచో దుర్గయనగ వే
రొకచో గాళియన నింక నొకచో భ్రమరాం
బిక యన నిట్లంతట తా
వకతేజము వెలసెనమ్మ! పందిళ్ళమ్మా॥ 33

కం॥ భావింప నన్నపూర్ణవు
గావ? "యమృతమస్తు"నుచు సకాలమ్ములయం
దీవాపోశనమిడి యం
బా! విందుల్ గూర్పుమమ్మ! పందిళ్లమ్మా॥ 34

కం॥ దాసుడ నీకనఁ దృప్తిగ
వ్యాసున కాహారమిడితివట! కాశిన్ నన్
దాసానుదాసుడని యుప
వాసమ్ముల నుంచకమ్మ! పందిళ్లమ్మా॥ 35

కం॥ శుంభనిశుంభాద్యాశర
దంభానిలఫణి! యఘాద్రితతదంభోళీ!
జంభరిపు హృదయసారస
బంభరి! సనుబ్రోవుమమ్మ! పందిళ్లమ్మా॥ 36

కం॥ అల కొమరుసామి వేలుపు
దళముల నడుపంగ నాడు దరిమున్నటులె
యిల దండుబాటయో తా
వలముగ నిల్చితివిసుమ్మ! పందిళ్లమ్మా॥ 37

కం॥ మగడు కిరాతుండయి ము
దుగ జనుచుఁ బోయసీ! యనుచు మెల్లన దా
వగుచుండ సురాపగతో
పగతో నిటనుంటివమ్మ! పందిళ్లమ్మా॥ 38

కం॥ శృంగార రసాకృతి నా
లింగనమిడి యుండె రామలింగాలయమం
దుంగంగ తదీయజల మ
భంగమధురతరము సుమ్మ! పందిళ్లమ్మా॥ 39

కం॥ హెచ్చిన రిపువనికి న్గా
ర్చిచ్చగు నామందపాటిచినరాజును మో
క్షేచ్ఛావరుఁడయి యిటకుఁ
వచ్చి నినుఁ గొల్చెనమ్మ! పందిళ్లమ్మా॥ 40

కం॥ నీపేర నొక్కమామిడి
తోపా చినరాజు నాటి తోరంబగుచుఁ
జూపట్టు దన్నుగ నాతని
పాపన తోడైతివమ్మ! పందిళ్ళమ్మా॥ 41

కం॥ అల మందపాటి చినరా
జలయక నీమ్రోల నిచటి యతిబలులతో మి
తులతో జేసియు సాములు
బలిగుడులాడెనుగదమ్మ! పందిళ్ళమ్మా॥ 42

కం॥ అధికార స్త్రీగాని పుర
పృథు లైశ్వర్యంబు దనకు రింపగ జోరుల్
బధమెది? ముదుసలి! యనగా
పధమది యంటివికదమ్మ! పందిళ్ళమ్మా॥ 43

కం॥ పొలిమేరతగవునఁ రిపు
బలములు చెలరేగ నట్టె నలనగుగాలిఁ
గొలిపి పగఱకన్నులలో
పల కారం బిడితివమ్మ! పందిళ్ళమ్మా॥ 44

కం॥ మున్ను ప్రాంతపు గ్రామము
లన్నిట పందిళ్ళపల్లియనగా గడు బే
రెన్నిక గొన్నదియట వి
ద్వన్నిచయమ్మంటు(జుమ్మ! పందిళ్ళమ్మా॥ 45

క॥ ఘన యోగులకిది నెలవని
వినుపింపంగ కనుపర్తి వేంకటాచా
ర్యునికృతియా "కైవల్యన
వనీతము" గలిగెఁగదమ్మ! పందిళ్ళమ్మా॥ 46

క॥ ఆతతవీణాచార్య
ఖ్యాతిన్ రాణ్ణిభల భాష్యకాచార్య తనూ
జాతత్రయగానం బా
పాతమధురమిచ్చెనమ్మ! పందిళ్ళమ్మా॥ 47

క॥ పందిళ్లపల్లి నీకుఁ
మందిర మిందున్న జనసమాజము సంతో
సందియమేలా? నను మను
పం దయతోఁ జూడుమమ్మ! పందిళ్లమ్మా॥ 48

క॥ ఇది జన్మభూమియైనను
పదపడి సాహితిని వేటపాలెమ్మున నే
జదివితి తత్ఫలము భవ
త్పదభజనన్ గలుగునమ్మ! పందిళ్ళమ్మా॥ 49

క॥ జననివలె జన్మభూమియు
గణనీయంబంటి నిక భగవతివి నిన్నున్
గనుగొంటిన్ మది నీపద
వనజము లిదుకొంటినమ్మ! పందిళ్లమ్మా॥ 50

క౦॥ దుండగముగ బీటలపై
బెండిలి దప్పింప దగవు బెట్టుకొనిన యా
మొండిశిఖండుల పాపము
పండుట యేనాటికమ్మ! వందిళ్లమ్మా॥ 51

క౦॥ పురమర్దను చిచ్చుఱక
న్నరమరగొని యొక్కొకప్పు డరయవరిఁగవీ
శ్వరరోషాగ్ని రిపువరం
పరాటవినిఁ గాల్చునమ్మ! వందిళ్లమ్మా॥ 52

క౦॥ సద్భక్తకవిమనస్క్షో
భోద్భూతాభీలబాడబోషర్చుధకీ
లోద్భటము ద్విషదుదధి సం
పద్భరముఁ బీల్చునమ్మ! వందిళ్లమ్మా॥ 53

క౦॥ కట్టిడుల దిట్టవలదా
కుట్టకయే యున్నఁ దేలుఁగుమ్మరిపుర్వుం
చట్టె హసింతురు జను లి
ప్పట్టున గనిపెట్టుమమ్మ! వందిళ్లమ్మా॥ 54

క౦॥ కవి కపకృతి గావించుట,
శివనిందయొనర్చుట, ఫణి జెనకుట, సాధ్వీ
నివహముఁ జెఱుపఁదలంచుట
పవిగొని ముద్దాడుటమ్మ! వందిళ్లమ్మా॥ 55

కం॥ కొట్టిరే? తొల్లికవుల్ దగ
దిట్టరి యారి నర్ధినన్న దీవించి సిరుల్
పెట్టిరి నీబలమున కవి
పట్టుంగొమ్మవుకదమ్మ! పందిళ్లమ్మా॥ 56

కం॥ సుస్మేరాస్యసుధన్నను
విస్మయముగ బెంచి క్రోధవీక్షణశిఖిచే
నస్మచ్ఛత్రుకలాటవి
భస్మము గావింపుమమ్మ! పందిళ్లమ్మా॥ 57

కం॥ దుష్టులు నిందల కోర్చియ
రిష్టంబులు పెట్టుచుండరె? కలమునకు దు
శ్చేష్టలకలిమి నిహపర
భ్రష్టులనం బడుదురమ్మ! పందిళ్లమ్మా॥ 58

కం॥ గ్రంధరచనాప్రవీణ ధు
రంధర కవిగంధసింధురంబేనను గ
ర్వాంధుడు నిను వేడక భవ
బంధము తెగుటెట్టులమ్మ! పందిళ్లమ్మా॥ 59

కం॥ శ్రుతియు తృతీయశ్రుతియగు
ద్రుతమ్మహమ్మతి మొదట నొదుగ నొదుగు గలా
ప్రతిభ నినుబాడు సుకవి
ప్రతతికి యశమబ్బునమ్మ! పందిళ్లమ్మా॥ 60

కం॥ యతి యతిత్వము వెంబడిబడు
సతి సతిపప్రాన ప్రానము పదగతి దు
ర్గతియగు సుకవికి గీర్తి
ప్రతివత్తి యొసంగదమ్మ! వందిళ్లమ్మా! 61

కం॥ నీరూపకల్పనంబున
బూరుషుడు గడించు నిత్యమోక్షమ్మును కా
కేరు ధనమదాంధుల నే
వారతిగొన నేర్తురమ్మ! వందిళ్ళమ్మా! 62

కం॥ నీమహిమంబును దెలియక
పామరుడయి స్వీకరించు బరమతము నరుం
డా మోక్షపదవి నందక
బాముల బడుచుండునమ్మ! వందిళ్ళమ్మా! 63

కం॥ ఇచ్చియుఁ గడిపెడు బిడ్డల
దచ్చితురతమాయగ నిధిదారిద్ర్యము పై
పెచ్చుగనిడె నీవిక నం
వచ్చియమిడి ప్రోవుమమ్మ! వందిళ్ళమ్మా! 64

కం॥ దుష్టశనిగ్రహ మిట్టుల
కష్టమ్ముల పాలుజేసి కలచుచునుండెన్
నిష్టన్నిను గొలిచెద దద
వష్టంభన మాపుమమ్మ! వందిళ్ళమ్మా! 65

క॥ ఒడలిం జందన మలదినఁ
బడుకొన్నన్ బూలపాన్పుపయిఁ బాయసమున్
గుడిచిన సుఖము ఋణాగ్నిం
బడిన నరుం డందడమ్మ! పందిళ్లమ్మా॥ 66

క॥ భూధారిణి! నీనాథు న
నాథుడనై పెండ్లిగాక నాడడిగితి నిల్
నీధర్మాన గలిగె ఋణ
బాధను నేడడపుమమ్మ! పందిళ్లమ్మా॥ 67

క॥ వేధకునై నను దుస్సహా
మీాధర మానవున కలవియే? భరియింపన్
సాధనమగు నీకృప ఋణ
బాధానల మార్పుమమ్మ! పందిళ్లమ్మా॥ 68

క॥ పాథోధిఁబుట్టి గరళము
వేధోండము గాల్పజూడ వేమ్రింగిన గం
గాధరునకు గృహిణివి ఋణ
బాధానల మార్పుమమ్మ! పందిళ్లమ్మా॥ 69

క॥ గాధితనూజుడు చంద్రమ
తీధవునిన్ దీనదశకు దెచ్చుట కనువౌ
సాధన మెది? యని నా ఋణ
బాధానల మార్పుమమ్మ! పందిళ్లమ్మా॥ 70

కం॥ తనువునఁ గార్శ్యము జూపుఁ
మనమున ధృతిమాపు, నోట మాటయు నాపుఁ
ఋణబాధ కెవండోపుఁ
వ్రణబాధయె మేలు సుమ్మ! పందిళ్ళమ్మా॥ 71

కం॥ రాజ్యంబుఁ గవితాసా
మ్రాజ్యంబునకుఁ సమానమా? యని దైవఁ
భోజ్యాతురునిం జేయక
ప్రాజ్యయశోధనములిమ్మ! పందిళ్లమ్మా॥ 72

కం॥ జననీ! నిను బాగడవలెం
తునుపో! సంగీతసాహితులు నేను న్నే
నని ముందునడచు నీపా
వననామాక్షరబలమ్మ? పందిళ్ళమ్మా॥ 73

కం॥ అంబా కృతిఁబాడుచు రా
గం బాలాపనము సేయఁగా డెందము దే
హంబు మఱచి సంస్కృతితా
వంబుఁ గనకుండెనమ్మ! పందిళ్లమ్మా॥ 74

కం॥ వేడుచు నాడుచు పాడుచు
వీడక నినుఁగొల్చు భక్తవితతికి సతముఁ
దోడయి సంపదలిడి కా
పాడెడు దేవతవుసుమ్మ! పందిళ్ళమ్మా॥ 75

కం॥ కనుమూసిన గన్దెఱచినఁ
బూనరగ బ్రహ్మాండభాండముల నిండిన నీ
తనుకాంతి మహానందపు
వనధి న్మునుదేల్చె నమ్మ! వందిళ్లమ్మా॥ 76

కం॥ నీకరుణఁగొన్న భక్తున
కాకలి దప్పియు నిదురయు నార్తి భయంబుఁ
జీకులు రావంచు నమో
వాకము లర్పింతునమ్మ! వందిళ్ళమ్మా॥ 77

కం॥ నిను సగము పొగడినంతనె
నను మెచ్చియు నాదిభట్ట నారాయణాడా
సునిచే బిరుదంబును దీ
వన మిప్పించితివి సుమ్మ! వందిళ్ళమ్మా॥ 78

కం॥ నీకొలుపుసేయు భక్తుల
కేకాలంబునను గొఱత యేర్పడదనుచుఁ
నాకెఱుకపడె నిజమ్మని
వాకొనుచున్నాఁడనమ్మ! వందిళ్లమ్మా॥ 79

కం॥ ధృతియు, శ్రుతిలయజ్ఞానా
దృతి నిశ్చలమతి ప్రతాపతీవ్రాగ్నిలన
ద్ధృతి సద్గతి యిడు నీకుఁ
బ్రతిదేవత లెవ్వరమ్మ! వందిళ్లమ్మా॥ 80

కం॥ ధారాధృతిఁ గవిత నని
ధారాధృతి జగతి నంతతయుశమ్ము జలా
ధారాధృతి గేదార మ
పారాధృతిఁజూపుమమ్మ! వందిళ్ళమ్మా॥ 81

కం॥ కారము పసిబిడ్డల కోం
కారము వేదమున కఖిలకామితఫలదా
కారము శిష్టులకిడు నం
భారము నీసామ్మునమ్మ! వందిళ్ళమ్మా॥ 82

కం॥ హారము మణి ఫణియుతము, వి
హారము దీనావనాఘ మనురచమూసం
హారము కృత్యము మహిమ మ
పారము నీకు గలదమ్మ! వందిళ్ళమ్మా॥ 83

కం॥ కరము నిరంతరదానా
కరము గభీరగుణమణినికరమా? రత్నా
కరము నిగమభాస్వరమా?
స్వరము నినుఁ గొల్తునమ్మ! వందిళ్ళమ్మా॥ 84

కం॥ దారమునఁ బేటయు, మం
దారమునఁ బూలతోంట, ధన్వునకుఁ భూ
దారమునఁ వేట, భవద
పారకృపఁ వెలయుఁనమ్మ! వందిళ్ళమ్మా॥ 85

కం॥ సారమునఁ బైరుల నం
సారమునఁ బాసురులను చండామితదో
స్సారమునఁ వీరులను క్రొ
పారతి బెంతువుగదమ్మ! పండిళ్ళమ్మా॥ 86

కం॥ రాగం బర్ధులజూడ వి
రాగం బాగివీడ ధనపరాగము సంధ్యా
రాగం బర్యాసువేఁడ బ్ర
భాగరిమం బిడితినమ్మ! పండిళ్ళమ్మా॥ 87

కం॥ సారము గన్పింపని సం
సారము మెడగట్టుకొని విచారము భయవి
స్తారము గనినాఁడను వి
స్ఫారముదం బీయుమమ్మ! పండిళ్లమ్మా॥ 88

కం॥ నమ్మనివాఁడు చెడు నిధా
నమ్మని నీనామకీర్తనము యోగవిధా
నమ్మని నమ్మిన భవతా
పమ్మనిశము దొలగునమ్మ! పండిళ్లమ్మా॥ 89

కం॥ పద్మము వగగాలినడచు
పద్మము నూత్నపరిమళము బరగించు మహా
పద్మము సుఖమిడు నీపద
పద్మము మోక్షమిడునమ్మ! పండిళ్లమ్మా॥ 90

కం॥ పారము గన్పడని యకూ
పారము కద! సంస్కృతి గడవగ స్మరణ వ్యా
పారము శాకితర వ్యా
పారము పనిసేయదమ్మ! వందిళ్లమ్మా॥ 91

కం॥ వనమా మునులకు, ఘనజీ
వనమా నమరులకు, దారపతులకు నవయౌ
వనమా పతితులకును పా
వనమా, నీస్మరణమమ్మ! వందిళ్ళమ్మా॥ 92

కం॥ వారము సింగమ్మగు బరి
వారము సురవార మాయవారము సేయన్
వారముఁ బంపెదవా ప్రీతి
వారమునకు దగునటమ్మ! వందిళ్ళమ్మా॥ 93

కం॥ కుశము కలుగ విప్రేం దం
కుశము కలుగ మావటీడు, క్షోణీపతి నిరం
కుశము కలుగ తనవశముఁ
వశమై చరియించునమ్మ! వందిళ్ళమ్మా॥ 94

కం॥ పొందుగ పద్యము సిరిగల
వందల కందించు టూరబందుల మెడలో
గందము వ్రాయుట రసికుడు
వందలకొలఁ దుండదమ్మ! వందిళ్లమ్మా॥ 95

క॥ దొడ్డసిరిగలుగ దెలియని
గుడ్డి కనునె? కవిత సొంపుగుల్కెడు తెఱుగుల్
తెడ్డెఱుగునె? కూరలరుచి,
వడ్డనకే తగుగదమ్మ! పందిళ్ళమ్మా॥ 96

క॥ లిబ్బి తిరంబని యుబ్బుచు
గబ్బుపుగూర్పరుల గనడు కని వెలయాండ్రన్
తబ్బిబ్బై రొక్కొక్కడు,
వబ్బంబుగ నిచ్చునమ్మ! పందిళ్ళమ్మా॥ 97

క॥ ఉరుగౌరవ పదవులకై
కరమర్థి నొనర్చెద రధికార్థకులిం దా
మెఱమెచ్చుల దాతలకున్
బరమార్థము దొరకదమ్మ! పందిళ్ళమ్మా॥ 98

క॥ పాయము పోనుండె, జరా
పాయము రానుండె, ముక్తిబడయుటకు మహో
పాయము లేకుండె, నభి
ప్రాయము సెలవొసగుమమ్మ! పందిళ్ళమ్మా॥ 99

క॥ గాటపుభక్తిన్ డెందపుఁ
బీటపయిన్నిల్పి నిన్ను వేడితి నికనే
నాటికి మోక్షద్వారక
వాటము దెఱపింతువమ్మ! పందిళ్ళమ్మా॥ 100

కం॥ దూలించితిఁ గామాదుల,
నాలించితిని శ్రుతి ధనమదాంధులకొలువుం
జాలించితిఁ బితృవాక్యముఁ
బాలించితిఁ బ్రోవుమమ్మ! వందిళ్ళమ్మా॥ 101

కం॥ మీసలుదువ్వుచు వయసున
జేసిన పనులెల్ల జెప్ప సిగ్గగు నాకే
దోసములై యిపుడు దుర
భ్యాసములై తోచెనమ్మ! వందిళ్ళమ్మా॥ 102

కం॥ తెరువయ్యె నిరులు పాముం
గఱచిన నదియొక్క దోమకాటుగ నుండెన్
నెఱదయ్యము సఖుడయ్యెన్
పరికింపగ వయసునందు వందిళ్ళమ్మా॥ 103

కం॥ వేయేల మహాపాతక
తోయధిలోబడితిని కృపతోడ ననున్నీ
చేయూతనొసగి యిక నిర
పాయమ్మగు మోక్షమిమ్మ! వందిళ్ళమ్మా॥ 104

కం॥ శక్తివని తలఁత నామ్మా
యాసక్తముగ గొలువ సురాళి నేమి నరులకున్
ముక్తియొసగుదువు నీకిది
భక్తావనదీక్షసుమ్మ! వందిళ్ళమ్మా॥ 105

కం॥ అమ్మా! భగవతివని నిను
నమ్మియు నీదగు సహస్రనామంబుల నే
నెమ్మిఁజపించెద భవతా
సమ్మను దొలగింపుమమ్మ! పందిళ్ళమ్మా॥ 106

కం॥ భోగము త్యాగము మహితో
ద్యోగమ్మున్నిదు భక్తియోగమునన్ నం
యోగంబగుఁ గవికని నిన్
బాగుగఁ బ్రార్థింతునమ్మ! పందిళ్ళమ్మా॥ 107

కం॥ కంజజ నారాయణ మృ
త్యుంజయులను దారిజూపుదువు నీ తేజః
పుంజంబున భక్తమనః
పంజరపుం జిలుకవమ్మ! పందిళ్లమ్మా॥ 108

కం॥ ఇంధనసములని ద్రవ్యము
దాంధుల గోపాగ్ని గాల్చి యడతువు తన్ని
ర్బంధమ్ముల, భక్తిగహన
పాంధుడ నను గావుమమ్మ! పందిళ్లమ్మా॥ 109

కం॥ వరమడిగెదను చతుర్విధ
పురుషార్థమ్ముల నొసంగి పోవుమనుచు నీ
వరమరగొన కద్దానిన్
ద్వరగ బ్రసాదింపుమమ్మ! పందిళ్ళమ్మా॥ 110

క॥ వాస్తవముగ నిఁబోలిన
నిస్తుల మోక్షప్రదాత్రి నిన్నేగానన్
దుస్తర భవజలధికి నీ
ప్రస్తుతి నౌకయగునమ్మ! వందిళ్ళమ్మా॥ 111

క॥ సూక్తంబులు ఘోషించున్
శాక్తేయం బతుల మోక్షసాధనమని నీ
భక్తి లభించుట జనులకు
ప్రాక్తనపుణ్యమునమ్మ! వందిళ్లమ్మా॥ 112

క॥ పూరుషుడు పురాణాగమ
పారంగతుడగునుగాక బడయునె మోక్షం
బారయ నీపదభక్తిన్
వారక లభియించునమ్మ! వందిళ్లమ్మా॥ 113

క॥ నరుడార్తి దూలునప్పుడె
స్మరియించున్ మఱచుచుండు స్వాస్థ్యముగొని నిన్
స్థిరభక్తి గొలువకెట్టుల
పరమార్థము దొరకునమ్మ! వందిళ్లమ్మా॥ 114

క॥ కొలువు సుఖంబుల పెంపున్
గొలువు విమోహాపరవశులకున్ బాధన్ మే
లొల్లెలువు సరికెవడగొలువు ప్రా
బలుకుల గీలొల్లెలువునమ్మ! వందిళ్లమా॥ 115

కం॥ జవసత్త్వనిధానము లా
జవంజవ విభేదనములు సర్వగుణాగణా
ర్జవ సాధనములుగావా
భవదంఘ్రులు గొల్తునమ్మ! పందిళ్ళమ్మా॥ 116

కం॥ ఇల సహజగానకవితా
విలాసులను దెలిసి గౌరవింపగలరె? మ
ర్త్యులు; ధనమిడనేర్తురు నీ
వలె ముక్తినిడరుగదమ్మ! పందిళ్ళమ్మా॥ 117

కం॥ అర్థినయి భక్తితోఁ దగ
బ్రార్థనముఁ జేయుచుంటి పైనుండెదు త
త్త్వార్థం బెఱిగించి యశో
వర్ధనముఁ సెలుపుమమ్మ! పందిళ్ళమ్మా॥ 11

కం॥ కస్తిబడియైన సలుప ను
పాస్తిస్వరూప మెలమి గనబఱతువు ప్రణవం
బాస్తికతకు మూలంబని
వాస్తవ తత్త్వముగనమ్మ! పందిళ్లమ్మా॥ 1

కం॥ సుకవులు దరిద్రతృష్ణా
గ్నికిదాళక లుబ్ధుడగు ధనికగృహమ్మృగతృ
ష్ణగడకుజని యొదియుం దో
పక నిను దలతురుగదమ్మ! పందిళ్లమ్మా॥

కం॥ తమ సంపదలన్నియు ని
త్యములని నమ్మికొని ధనమదాంధులు "ధనమూ
లమిదంజగ త్తొ"టంచును
భ్రమచే గర్వింతురమ్మ! పండిళ్లమ్మా॥ 121

కం॥ కవి పండిత గాయక నట
నివహంబుఁ గాంచి లోభి నిలువున నీరై
శవమటు పల్కఁడు కొండయు
బవియన నెట్లుండునమ్మ! పండిళ్లమ్మా॥ 122

కం॥ నీరమణువలచి సఖియై
భైరవునిఁ గన్న విష్ణుపైనలుగవు భా
గీరథియె లోకువా? మన
వారని నీకున్నదమ్మ! పండిళ్లమ్మా॥ 123

కం॥ రాజులు కవిరాజులు రిపు
రాజిగెలువ శస్త్రశాస్త్రరాజి నొసగి నీ
తేజము గన్పర్తువు వి
భ్రాజిత పుణ్యాత్మవమ్మ! పండిళ్లమ్మా॥ 124

కం॥ నాయెడదతుమ్మెద రొదం
జేయు నెనరుజేనెనానిచెందక దనివిఁ
నీ యడుగుందమ్ముల నెడ
బాయంజాలదుగదమ్మ! పండిళ్లమ్మా॥ 125

క॥ అగపడుమమ్మా! కనులగొల
తెగుతేర్పడె నాకు జ్ఞానదృష్టిఁ బ్రసాదిం
పగనగు కృపాంజనముదా
పగనేల? వెల శతకమ్మ! వందిళ్ళమ్మా॥

క॥ అంబా! యీ శతకము ని
త్యంబు జదువువారి కాయురారోగ్యైశ్వ
ర్యంబులిడి కొనుము! సుతలా
భంబని దీవింపుమమ్మ! వందిళ్ళమ్మా॥

క॥ జయజయ జయకాత్యాయని!
జయజయ శర్వాణి! మృదుల సారసపాణీ!
జయజయ హైమవతీ! భవ
భయముల దొలగింపుమమ్మ! వందిళ్ళమ్మా॥

క॥ మంగళము! గుణశ్రేణీ!
మంగళము! వినీలవేణి! మంజులవాణీ!
మంగళము! సుపాణి! కృపా
పాంగములం జూడుమమ్మ! వందిళ్ళమ్మా॥

క॥ శతకపు పళ్లెరమున నం
స్తుతి తైలమిడి వెలిగించి సుయశోజ్యోతిః
ధృతి అచ్చయకవితాగుణ
వతిహారతి బాడెనమ్మ! వందిళ్లమ్మా॥

సమాప్తము.

ప్రకటన.

శ్రీకృష్ణావతారమహాభారతము.

గేయప్రబంధము—ఐదుపర్వములు.

ముప్పదిహరికథాకాలక్షేపములు.

సంగీతమునకు సెలయేఱు! సాహిత్యమునకు బిడారు! నీతులకుఁ గొటారు! ఉపాఖ్యానములకు బారు! ఇందు భారత భాగవత హరివంశములయందుగల పాండవ ధార్తరాష్ట్రుల చరిత్రములును, శ్రీకృష్ణుడాబాల్యంబుగ గనబఱచిన యద్భుత మహిమంబులును నవరసభరితముగ వర్ణింపఁబడినవి. మఱియు "హరికథాపితామహ" బిరుదాంచితులు, సంస్కృతాంధ్రాంగ్ల పారశీకాదిక బహుభాషాకోవిదులు, సహజనృత్యగానకవితా వినోదులు నగు బ్రహ్మశ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారిచే రచింపఁబడిన (వేదవేదాంగముల సారమనఁదగి నృత్యగాన కవితావిద్యల మహిమమును వివరించు) గొప్ప పీఠికయుంగల ఈ గ్రంథమును సకల జనముల కందించు నుద్దేశముతో ఒక్కొక్క పర్వము వెల రు 1—0—0 మాత్రమే నిర్ణయింపఁబడినది.

వలయువారిట్లు వ్రాయుడు!

కట్టా అచ్చయ్యా
వేటపాలెం,
బాపట్ల తాలూకా, (గుంటూరుజిల్లా.)